Phones : (O) 040-23225740 Fax : 040-23224193

# PROGRESSIVE RECOGNISED TEACHERS' UNION A.P.

(Formerly Panchayat Raj Teachers' Union A.P.) Regd. No. 67/73

(Name change approved by the Govt. of Andhra Pradesh vide G.O. Ms. No. 256 G.A.D. (Ser. wel) Dt. 31-5-2002)

Affiliated to All India Federation of Teachers Organisation, Delhi

Permanent Member of A.P. Civil Services Joint Staff Council vide G.O. Ms. No. 303 G.A.D. Dt. 22-6-1994

**H.No. 3-5-1039, Narayanaguda, Hyderabad - 500 029**

**P. VENKAT REDDY**
*PRESIDENT*
Ph: 23220495 (R) Cell : 94402 95265

**PRTU AP**

**P. SAROTHAM REDDY**
*GENERAL SECRETARY*
Ph: 23224193 (R) Cell : 98660 19766

Letter No.................................... Dated 28/5/13

HYDERABAD

## టీచర్ల కనీస వేతనం రూ॥23,200లుగా నిర్ణయించాలి

## 10వ వేతన సవరణ సంఘమునకు PRTU సిఫార్సులు

ఉపాధ్యాయుల కనీస వేతనము రూ॥23,200గా ఉండాలని PRTU పక్షాన 10వ వేతన సవరణ సంఘ ఛైర్మన్ శ్రీ ప్రదీప్ కుమార్ అగర్వాల్‌ను కోరినట్లు సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీ పి.వెంకట్‌రెడ్డి, శ్రీ పి.సరోత్తం రెడ్డి తెలియచేశారు.

తేది:27-5-2013 సోమవారం 10వ వేతన సవరణ సంఘ కమీషనర్ శ్రీ ప్రదీప్ కుమార్ అగర్వాల్‌ను కలిసి వేతన సవరణకు సంబంధించి PRTU ప్రతిపాదనలను అందచేయుట జరిగింది. ఈ కార్యక్రమములో PRTU అధ్యక్ష, ప్రధానకార్యదర్శులతో పాటు PRTUసంఘ శాసనమండలి సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు, శ్రీ కె.జనార్ధన్ రెడ్డి, శ్రీ బి.పుల్లయ్య, శ్రీ పూలరవీందర్, మరియు మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ బి.మోహన్‌రెడ్డి * కూడా పాల్గొన్నారు. శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసి తమ సిఫార్సులు అందించినట్లు వీరు తెలియచేసినారు.

* ప్రధాన సంపాదకులు నరహరి లక్ష్మారెడ్డి

### 10వ వేతన సవరణ సంఘమునకు PRTU ప్రతిపాదనల్లోని విశేషాంశములు

1) తేది:1-7-2013 నుండి నూతన వేతన స్కేళ్ళు అమలు లోకి తేవాలి.

2) తేది:1-7-2013 నాటికి ఉన్న కరువుభత్యమునకు మూలవేతనంతో కలుపుకొని 60% ఫిట్‌మెంట్‌తో వేతనములను స్థిరీకరించాలి.

3) గతంలో మాదిరిగా మాస్టర్ స్కేలు విధానమును కొనసాగించాలి.

4) 80 స్టేజీలు, 26 సెగ్మెంట్స్‌తో మాస్టర్ స్కేలు ఉండాలి. 3% పెంపుతో వార్షిక ఇంక్రిమెంటు వుండాలి.

5) కనిష్ట, గరిష్ట వేతనముల నిష్పత్తి 1:9.7గా ఉండాలి.

6) ప్రతిపాదించిన నూతన మాస్టర్ స్కేలు:

14200-430-15490-470-16900-510-18430-550-20080-600-21880-660-23860-720-26020-780-28360-850-30910-930-33700-1010-36730-1100-40030-1200-43630-1310-47560-1430-51850-1560-56530-1700-61630-1850-67180-2020-73240-2200-79840-2400-87040-2610-94870-2850-103420-3100-112720-3380-122860-3690-137620

7) ఉపాధ్యాయులకు సంబంధించి సెకండరీ గ్రేడు తత్సమాన టీచర్లకు 23200-71220 వేతన స్కేలును స్కూలు అసిస్టెంట్ కేడర్ వారికి 31840-92260 వేతన స్కేలును, ప్రదానోపాధ్యాయులు, మండల విద్యాధికారులకు 38930-103420వేతన స్కేలును ప్రతిపాదించుట జరిగినది.

8) ప్రస్తుత 6/12/18/24 సం॥ స్కేళ్ళతో యున్న 4 అంచెల అప్రయత్న పదోన్నతి పథకమును 5/10/15/20/25 సం॥స్కేళ్ళతో 5 అంచెల అప్రయత్న పదోన్నతి పథకమును ప్రవేశ పెట్టాలి.

Contd...2...

9) ఉపాధ్యాయ, ఉద్యోగులకు పదవీ విరమణ 60సం॥లకు పెంచాలి.

10) మహిళా ఉపాధ్యాయినులకు 2సం॥ల Child Care Leave ఇవ్వాలి.

11) గత PRCలో నష్టపోయిన సీనియర్ టీచర్లను దృష్టిలో ఉంచుకొని వెయిటేజి ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.

12) ఉపాధ్యాయులకు వేసవిసెలవులను శిక్షనల పేరుతో ప్రతి సంవత్సరము నిరోధిస్తున్నందున "నాన్ వెకేషన్" ఉద్యోగుల మాదిరిగా 30రోజుల సంపాదిత సెలవు ఇవ్వాలి.

13) ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి 1:20గా ఉండాలి.

14) అంధ ఉపాధ్యాయులకు ఇచ్చే రీడర్స్ అలవెన్సును 4 రెట్లు పెంచాలి.

15) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కరువుభత్యం శాతం ఉండాలి.

16) గ్రేటర్ హైదరాబాద్‌కు 35% అన్ని మున్సిపల్ కార్పోరేషన్‌లకు 30%, అన్ని జిల్లా కేంద్రాలకు 25%, మున్సిపాలిటీలకు 20%, గ్రామాలకు 15% చొ॥న జనాబాలో సంబంధం లేకుండా ఇంటి అద్దె భత్యము ఇవ్వాలి. కార్పోరేషన్స్,మున్సిపాలిటీ హద్దుల నుండి 20కి.మీ పరిధిలో, అలానే గ్రేటర్ హైదరాబాద్ సరిహద్దుల నుండి 25కి.మీల పరిధిలో పనిచేసే ఉపాధ్యాయులకు సంబంధిత నగర/పట్టణ ఇంటి అద్దె భత్యములు ఇవ్వాలి.

17) సర్వీస్‌తో నిమిత్తం లేకుండా ప్రతి ఉపాధ్యాయునకు పదవీ విరమణ తేదీ నాడు పొందుతున్న వేతనములో 60%"ఫించను"గా ఇవ్వాలి.

18) సర్వీస్‌లో రెండు సార్లు ఒకసారి ఉత్తర భారతదేశము, రెండవసారి దక్షిణ భారతదేశము యాత్ర చేసే విధముగా LTCసౌకర్యం కల్పించాలి.

19) రవాణా, దినభత్యములను 50% చొ॥న పెంచాలి. అన్ని రకాల అలవెన్సులు 100% పెంచాలి.

20) బ్యాంకుల్లోని ఉద్యోగాల కోసం IBPS నిర్వహిస్తున్న తరహాలో ప్రతి సంవత్సరము DSC నిర్వహించాలి. TET,DSCలలో ఏదో ఒక పరీక్ష మాత్రమే నిర్వహించాలని ప్రతిపాదించుటమైనది.

21) అర్థజీతపు సెలవు, సంపాదిత సెలవును విడి, విడిగా గరిష్టంగా 300 రోజులు నగదుగా మార్చుకొనుటకు అవకాశం ఇవ్వాలి.

22) అర్థజీతపు సెలవు కాలములో పూర్తి వేతనము పై కరువు భత్యము ఇవ్వాలి.

23) ఉన్నత పాఠశాలల్లోని వ్యాయామ, భాషాపండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి.

24) స్పెషల్ టీచర్లు రూ॥398/-లతో పనిచేసిన కాలమునకు "నోషనల్ ఇంక్రిమెంట్లు" ఇవ్వాలి.

25) ప్రసూతి అయిన మహిళా టీచర్లకు 6నెలల కాలము నెలకు రూ॥2,000/-చొ॥న ప్రసూతి అలవెన్సు ఇవ్వాలి.

26) పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులZPPF అకౌంట్లను GPFగా మార్చాలి.

27) అసెంబ్లీ నియోజక వర్గానికి ఒకరు చొ॥న ఉండే విధంగా ఉపవిద్యాశాఖాధికారుల పోస్టుల సంఖ్యను పెంచాలి.

28) ప్రతి ఉన్నత పాఠశాలకు, మండల విద్యావనరుల కేంద్రము బోధనేతర సిబ్బందిని నియమించాలి.

29) విద్యావాలంటీర్ల నియామకమును నిలిపి వేయాలి.

30) కుటుంబసభ్యులు మరణించినపుడు సంబంధిత క్రతువులు జరుపుకొనుటకు 11రోజల ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలి.

31) ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ చొ॥న ఉండాలి. తెలుగు, ఆంగ్ల భాషా పండితులను ప్రతి ప్రాథమిక పాఠశాలకు కేటాయించాలి.

32) ప్రతి యు.పి. పాఠశాలకు PET పోస్టును మంజూరు చేయాలి.

33) సక్సెస్ పాఠశాలల్లో పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్ల, పోస్టును మంజూరు చేయాలి.

PRTU ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి వీలైనంత త్వరలో నివేదిక పూర్తి చేస్తానని PRCకమీషనర్ హామీ ఇచ్చారని తమద్వారా ఉపాధ్యాయ సమాజమునకు తెలియచేయడమైనది. ఈ ప్రతిపాదనల పూర్తి ప్రతి www.prtuap.com లో పరిశీలనార్థము ఉంచడమైనదని తెలియ చేయుచున్నాము.

ఇట్లు
ధన్యవాదములతో

P. Venkat (signature)
(పి.వెంకట్ రెడ్డి)
అధ్యక్షులు

(signature)
(పి.నరోత్తం రెడ్డి)
ప్రధానకార్యదర్శి